


# ప్రభువా

**దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!**

**ప్రభువు: అనగా పరిపాలించేవాడు.**

1. **నా ప్రభువు: (నన్ను పరిపాలించువాడు అని అర్ధం)**

   **యోహాను 20:13** వారు అమ్మా, యెందుకు ఏడ్చుచున్నావని ఆమెను అడుగగా ఆమె **నా ప్రభువును** ఎవరో యెత్తికొని పోయిరి; ఆయనను ఎక్కడ ఉంచిరో నాకు తెలియలేదని చెప్పెను.

2. **నీ ప్రభువు: (నిన్ను పరిపాలించువాడు)**

   **కీర్తన 45: 11** ఈ రాజు **నీ ప్రభువు** అతడు నీ సౌందర్యమును కోరినవాడు అతనికి నమస్కరించుము.

3. **మన ప్రభువు: (మనలందరిని పరిపాలించువాడు)**

   **రోమా 16:20** సమాధాన కర్తయగు దేవుడు సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును. **మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకు తోడై యుండును గాక.**

4. **రాజులకు ప్రభువు: (రాజులను పరిపాలించువాడు)**

   **దానియేలు 2:47** మరియు రాజు ఈ మర్మమును బయలు పరచుటకు నీవు సమర్థుడవైతివే **నీ దేవుడు దేవతలకు దేవుడును రాజులకు ప్రభువును** మర్మములు బయలుపరచు వాడునైయున్నాడని దానియేలునకు ప్రత్యుత్తర మిచ్చెను.

5. **విశ్రాంతి దినమునకు ప్రభువు:**

   **మార్కు 2:28** అందువలన మనుష్యకుమారుడు **విశ్రాంతి దినమునకును ప్రభువై యున్నాడని** వారితో చెప్పెను.

6. **యేసు క్రీస్తు అందరికి ప్రభువు:**

   **అ. కా. 10:36** యేసుక్రీస్తు అందరికి ప్రభువు. ఆయన ద్వారా దేవుడు సమాధానకరమైన సువార్తను ప్రకటించి ఇశ్రాయేలీయులకు పంపిన వర్తమానము మీరెరుగుదురు.

***ఆయన మన ప్రభువు అయితే మనము చేయవలసింది:***

1. **యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకోవాలి:**

   **రోమా 10:9** అదేమనగా **యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని,** దేవుడు మృతులలోనుండి ఆయ నను లేపెనని నీ హృదయ మందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు.




2. **యేసు ప్రభువుని స్తుతించాలి:**

   కీర్తన 51:15 ప్రభువా, నా నోరు నీ స్తుతిని ప్రచురపరచునట్లు నా పెదవులను తెరువుము.

3. రోమా 10:12 యూదుడని గ్రీసు దేశస్థుడని భేదము లేదు; ఒక్క ప్రభువే అందరికి ప్రభువై యుండి, తనకు ప్రార్థనచేయువారందరియెడల కృప చూపుటకు ఐశ్వర్యవంతుడై యున్నాడు.

***ALERT:***

1 కొరింథ 8:5,6 **దేవతలన బడినవారును ప్రభువులనబడినవారును అనేకులున్నారు. ఆకాశమందైనను భూమిమీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయన నుండి సమస్తమును కలిగెను; ఆయన నిమిత్తము మనమున్నాము. మరియు మనకు ప్రభువు ఒక్కడే; ఆయన యేసుక్రీస్తు; ఆయన ద్వారా సమస్తమును కలిగెను; మనము ఆయన ద్వారా కలిగినవారము.**